ఇంటింటా జగనన్న సంక్షేమ ఫలాలు

మంత్రి అంబటి రాంబాబు

నకరికల్లు: ప్రతి గ్రామంలోనూ నూటికి 97 శాతం ఇళ్లకు జగనన్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.మండలంలోని రూపెనగుంట్లలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం మండల కనీ్వనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అంబటి మాట్లాడుతూ గ్రామంలో 161 సమస్యలు గుర్తించగా వాటిలో 137ను అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ ప్రజలు తిరిగే ప్రయాస లేకుండా అధికారులే గ్రామానికి వచ్చి పరిష్కరించే మహత్తర కార్యక్రమం జగనన్న సురక్ష అని కొనియాడారు. సచివాలయ వ్యవస్థను గ్రామానికే తీసుకువచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న గొప్ప మనసున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. రూ.2,27,000 కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ చేసి అవినీతిలేని పారదర్శక పాలన అందిస్తున్నారని తెలిపారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చాక 30లక్షలకు పైగా ఇళ్లపట్టాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న మాత్రమేనని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని బిడ్డగా, సోదరునిగా, మనవడిగా నిలబడి ఆదుకుంటున్నారని చెప్పారు. నాడు దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి నేడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ప్రజల పక్షపాతి అయిన ముఖ్యమంత్రిని మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించి ప్రజలకు సేవచేసే అవకాశాన్ని జగనన్న కోరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.నగేష్, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జూనెబోయిన హరీష్, సర్పంచ్ తెలగొర్ల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు మందా దానియేలు, గ్రామ కార్యదర్శి నర్రా మమత, వీఆర్వో ఏ.రామకృష్ణ, కోనంకి ఆదినారాయణ, గోగా యలమంద, సూదులగుంట్ల బ్రహ్మానందం, బద్దుల హరిబాబు పాల్గొన్నారు.


రూపెనగుంట్లలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు


సత్తెనపల్లిలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న అర్బన్ డెవలప్‌మెంట్ వైస్ చైర్మన్, నోడల్ అధికారి శ్రీనివాసరెడ్డి


జూపూడిలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ మేకల హనుమంతరావు తదితరులు

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

సత్తెనపల్లి: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అర్బన్ డెవలప్‌మెంట్ వైస్ చైర్మన్, నోడల్ అధికారి జి.శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని 13,14 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగినా సర్టిఫికెట్లు అందేవి కావన్నారు. వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గంటల వ్యవధిలోనే ఇంటికే తీసుకొచ్చి అందజేస్తున్న రోజులు వచ్చాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా 13, 14 వార్డులకు సంబంధించి 13వ సచివాలయంలో 1,198 గృహాల గాను 964 గృహాలకు సర్వే చేశారు. 175 దరఖాస్తులకు గాను 173 పరిష్కరించి సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు బండి రాజ్యలక్ష్మి, గద్దం శ్రీలత, మున్సిపల్ మేనేజర్ పేరం సాంబశివరావు, డీఎల్‌డీవో సుధాకర్, నాయకులు బండి మల్లికార్జునరెడ్డి, గద్దం వెంకటేశ్వర్లు, ఆకుల రమేష్, ఆకుల హనుమంతరావు, షేక్ గని, సిరిగిరి వెంకట్రావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, కాకుమాను రవి, కుకుట్ల శ్రీను, షేక్ మౌలాలి, సంకుల తిరుపతిరావు, మాతాల నాగేశ్వరరావు, షేక్ రఫీ, పాల్గొన్నారు.

130 పత్రాల పంపిణీ

అమరావతి: మండల పరిధిలోని జూపూడిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో మాధురి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మేకల హనుమంతరావు, వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబుల చేతుల మీదుగా లబ్ధిదారులకు 130 ధ్రువీకరణ పత్రాల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు భవిరిశెట్టి హనుమంతరావు, కాశిమాల పేరయ్య, పున్నారావు పాల్గొన్నారు.

రాయితీపై అన్నదాతలకు విత్తనాలు

నకరికల్లు: రాయితీపై అన్నదాతలకు రైతుభరోసా కేంద్రాల ద్వారా విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని రూపెనగుంట్లలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రాయితీ విత్తనాలను, సీసీఆర్‌సీ కార్డులను రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కనీ్వనర్ భవనం రాఘవరెడ్డి, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ నగేష్, వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు జూనెబోయిన హరీష్, ఈవోపీఆర్డీ కె.గిరిధర్ పాల్గొన్నారు.

పేద ప్రజల సమస్యలకు పరిష్కారం

క్రోసూరు: జగనన్న సురక్ష శిబిరాలతో పేద ప్రజల సమస్యలు పరిష్కారం లభిస్తుందని ఎంపీపీ పి.కోటయ్య అన్నారు. మండలంలోని క్రోసూరు -3 సచివాలయం(యర్రబాలెం), పీసపాడు గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. క్రోసూరు-3 సచివాలయ శిబిరంలో 249 అర్జీలు, పీసపాడు శిబిరంలో 67 అర్జీలు వచ్చాయి. అధికారులు వీటిని పరిశీలించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.జియావుల్‌హక్, ఈవోపీఆర్డీ పి.శివరామయ్య, గ్రామ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ జమీలా గఫూర్, అనుముల కోటిరెడ్డి, గార్లపాటి దాసు, వెలది అప్పారావు, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, అబ్దుల్ రహీం, ఎంపీడీవో బి.మహేష్, గ్రామ సర్పంచ్ రాజు, వైస్ ఎంపీపీ విప్పల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

11న దివ్యాంగులకు శిబిరం

క్రోసూరు: స్థానిక ఏపీ మోడల్ స్కూలులో ఈనెల 11న దివ్యాంగులకు అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పరికరాలు అందజేసేందుకు గుర్తింపు శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.మహేష్ శుక్రవారం తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి 3 గంటల వరకు శిబిరం నడుస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పెదకూరపాడు, అచ్చంపేట, అమరావతి, క్రోసూరు, బెల్లంకొండ మండలాలకు చెందిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరానికి హాజరయ్యే వారు సదరం ధ్రువీకరణ పత్రం, రేషన్, ఆధార్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలు, ఫోను నంబర్‌తో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9959127045, 9849494266, 9502123060 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

గిరిజన రైతులకు ఉచితంగా వేప పిండి పంపిణీ



రాజుపాలెం: మండలంలో పండ్ల తోటలు వేసిన గిరిజనులకు నాబార్డు ఆర్థిక సహాయంతో అవార్డు సంస్థ ఆధ్వర్యంలో వేప పిండిని శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. చల్లాపల్లి తండా, లక్ష్మీపురం తండాలలో మామిడి, బత్తాయి తోటలు వేసిన 60 మంది గిరిజన రైతులకు ఎకరాకు 50కేజీల చొప్పున వేపపిండి, వానపాముల ఎరువులను అందించారు. కార్యక్రమంలో అవార్డు సంస్థ కో-ఆర్డినేటర్ ఎం. సుధాకర్, కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తల్లీకొడుకుల మాయంపై కేసు నమోదు

అమరావతి:తల్లీకొడుకుల మాయంపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక మెయిన్ బజారులో నివాసం ఉంటున్న కాటుబోయిన సురేష్ తన భార్య శిరీష, నాలుగేళ్ల కుమారుడు రాజ్ కార్తికేయ ఈనెల 2న ఉదయం 10:30 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయారని గురువారం రాత్రి ఫిర్యాదు చేశాడు. తమ భార్యని రామకోటేశ్వరరావు మభ్యపెట్టి పిల్లవాడి సహా తీసుకెళ్లిపోయాడని అనుమానంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ సంఘటనపై సీఐ బ్రహ్మం ఆదేశాల మేరకు ఎస్ఐ నాగేంద్రరావు శుక్రవారం కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో పడి వ్యవసాయ కూలీ మృతి



పెదకూరపాడు: బావిలో పడి వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మండలంలోని అబ్బరాజుపాలెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిరుమామిళ్ల తిరుపతమ్మ (చిన్నమ్మాయి) (55), భర్త వెంకట్రావు కలసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తిరుపతమ్మ స్థానిక చెరువు సమీపంలోని గిలక బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గుర్తించి బయటకు తీసేలోపు ప్రాణం పోయింది. మృతురాలికి ఇద్దరు సంతానం ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముప్పాళ్ల: మండలంలోని చాగంటివారిపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల్ని తొలగించే పనిలో భాగంగా శనివారం ముప్పాళ్ల, చాగంటివారిపాలెం గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రూఫస్ డానియేల్ తెలిపారు. వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

నకరికల్లులో..

మండలంలోని కండ్లకుంట, చాగల్లు, చీమలమర్రి, దేచవరం, రూపెనగుంట్ల, శాంతినగర్ గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రూఫస్ డానియేల్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అమరావతిలో..

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ అశోక్ కుమార్ తెలిపారు.

సత్తెనపల్లిలో..

మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ సత్తెనపల్లి టౌన్ ఏఈ పి.రవికిరణ్ శుక్రవారం తెలిపారు. విద్యుత్ సమస్యలపై టౌన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబరు 9494116238కు ఫోన్ చేయాలని సూచించారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

రాజుపాలెం: మండలంలోని అనుపాలెంలో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీకి చెందిన యూత్ నాయకులు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'రాజకీయ దురుద్దేశంతోనే న్యాయవాది బత్తుల అసత్య ఆరోపణలు'

సత్తెనపల్లి ఏపీపీ బగ్గి నరసింహారావు

సత్తెనపల్లి: రాజకీయ దురుద్దేశంతో న్యాయవాది బత్తుల ఆదినారాయణ మంత్రి అంబటి రాంబాబుపై అసత్య ఆరోపణలు చేశారని సత్తెనపల్లి ఏపీపీ భగ్గి నరసింహారావు తెలిపారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీపీ పదవిని మంత్రి అంబటి రూ. 15 లక్షలకు అమ్ముకొని అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని బత్తుల చేసిన ఆరోపణల్ని ఆయన ఖండించారు. వాస్తవానికి ప్యానల్ పేర్లలో న్యాయవాది ఆదినారాయణ పేరు లేదని, అలాంటప్పుడు మంత్రి అంబటి రాంబాబు అతన్ని ఎలా ఏపీపీ కోసం సిఫార్సు చేస్తారని ప్రశ్నించారు. న్యాయవాది బత్తుల ఆదినారాయణ టీడీపీలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో చేరుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుపై నిరాధారమైన ఆరోపణలు చేశాడని ధ్వజమెత్తారు. ప్యానెల్‌లో ఐదుగురు పేర్లను జిల్లా జడ్జి నుంచి ప్రభుత్వానికి పంపుతారన్నారు. తాను పార్టీకి చేసిన సేవల్ని దృష్టిలో ఉంచుకొని తన పేరును ప్రభుత్వానికి మంత్రి అంబటి రాంబాబు సూచించడం వల్ల ఏపీపీ పదవి దక్కిందని నరసింహారావు వివరించారు.

ఆర్టీసీ ఖాళీ స్థలాల అద్దెకు టెండర్ల ఆహ్వానం

సత్తెనపల్లి: స్థానిక డిపో పరిధిలోని సత్తెనపల్లి, పెదకూరపాడు బస్ స్టేషన్లలో ఖాళీ స్థలాల్ని ఐదేళ్ల పాటు అద్దె ప్రాతిపదికన కేటాయించడానికి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం జి.ఎస్.వి.వి.కుమార్ శుక్రవారం తెలిపారు. సత్తెనపల్లి బస్ స్టేషన్‌లో వాటర్ కియోస్క్ షాప్, సైకిల్, స్కూటర్ స్టాండ్, పెదకూరపాడు బస్ స్టేషన్‌లో సోడా, కూల్‌డ్రింక్స్, టీ షాప్‌లకు టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. టెండర్ ఫారాల్ని 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు సత్తెనపల్లి డిపో మేనేజర్ కార్యాలయంలో అమ్మబడునని తెలిపారు. వాటిని పూర్తి చేసిన నరసరావుపేట కార్యాలయంలో ఈనెల 13న మధ్యాహ్నం 2 గంటల లోపు స్వీకరించి, అదే రోజు ఖరారు చేయనున్నట్లు చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అశ్రద్ధ వద్దు

రాజుపాలెం: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవితేజ నాయక్ సూచించారు. మండలంలోని కోటనెమలిపురిలో శుక్రవారం డెంగీ నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రవితేజనాయక్ వర్షాకాలంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, లేనిపక్షంలో మలేరియా, డెంగీ, మెదడు వాపు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జీవన్‌రావు, గంగాధర్, ఎంఎల్‌హెచ్ ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ రాజు, ఏఎన్ఎం రెహెనా, ఆశా కార్యకర్తలు సుజాత, కోటమ్మ పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ

నకరికల్లు: వరి విత్తనాలను రాయితీపై రైతులకు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు తెలిపారు. మండలంలోని నర్సింగపాడులో బీపీటీ-5204 వరి విత్తనాలను 50శాతం రాయితీపై రైతులకు శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంలో భాగంగా రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వరిలో విత్తన శుద్ధి, నారుమడి యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు మొహమ్మద్ జాన్ అహ్మద్, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


నర్సింగపాడులో విత్తనాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారి దేవదాసు

షేడ్ నెట్ నర్సరీల పరిశీలన

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం వెన్నాదేవి, కంకణాలపల్లి గ్రామాల్లోని షేడ్ నెట్ నర్సరీలను శుక్రవారం ఉద్యాన శాఖ అధికారిణి సీహెచ్. జనని పరిశీలించారు. నర్సరీ రిజిస్ట్రేషన్, లైసెన్స్ కోసం పాటించాల్సిన నియమ, నిబంధనల్ని నిర్వాహకులకు వివరించారు. నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. బిల్లు, నకల కాపీల్ని సంబంధిత ఉద్యానశాఖ అధికారికి సమర్పించాలని చెప్పారు. మొక్కలను అమ్మేటప్పుడు తప్పనిసరిగా ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు పలు లాభాలు

నార్నెపాడు(ముప్పాళ్ల): రైతులంతా ప్రకృతి వ్యవసాయం ద్వారా రాబోవు తరాలకు ఆరోగ్యంతో పాటు మంచి భూమిని అందించవచ్చని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి చెప్పారు. మండలంలోని నార్నెపాడులో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అమలకుమారి మాట్లాడుతూ పీఎండీస్ పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవడం ద్వారా భూమి సారవంతం అవుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుకి ఖర్చు తగ్గి ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. అనంతరం గ్రామంలో వేమూరు ప్రసాద్ పొలంలో పీఎండీస్ నవధాన్యాలు చల్లారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్త ఉమామహేశ్వరి పొలం వద్ద పీఎండీఎస్ నవ ధాన్యాల పంట పరిశీలించారు. లంకెలకూరపాడులో ప్రకృతి వ్యవసాయ విధానంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసిన పొలంలో అంతర పంటలు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం అడిషనల్ డీపీఎం ప్రేమ్‌రాజు, మండల వ్యవసాయాధికారి ఎం.అరుణ, అసోసియేట్ నందకుమార్, ఏఈవోలు ప్రియాంక, సుభాని, పావని, విలేజ్ యానిమేటర్ శిరీష, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలిస్తున్న అమలకుమారి, సిబ్బంది

వైఎస్‌ఆర్ జయంతి వేడుకల్ని విజయవంతం చేయాలి

సత్తెనపల్లి: దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు విజయవంతం చేయాలని మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి కోరారు. మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పలుచోట్ల వైఎస్ విగ్రహాలకు నివాళులతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

క్రోసూరులో..

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు, సాయంత్రం దొడ్లేరు-1 సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వక్తిగత కార్యదర్శి దర్శి వెంకటేశ్వరరావు తెలిపారు.

వైద్యులకు సత్కారం

సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి బదిలీపై వచ్చిన నేత్ర వైద్యులు డాక్టర్ అరుణ కుమారి, దంత వైద్యులు డాక్టర్ జాఫ్రీలను వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ బదిలీపై వచ్చిన వైద్యులు ఉన్నతమైన సేవలందించాలని కోరారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ సేవాభావంతో రోగులకు అత్యుత్తమైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, మెడికల్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.


సత్కారం అందుకున్న వైద్యులతో కొత్త రామకృష్ణ, డాక్టర్ లక్ష్మణరావు తదితరులు

9న నరసరావుపేటలో బీసీల ఆత్మీయ సమావేశం

నరసరావుపేట: పట్టణంలోని టౌన్‌హాలులో ఈనెల 9వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు టౌన్‌హాలులో నిర్వహించే బీసీల ఆత్మీయ సమ్మేళన సభకు జిల్లాలోని బీసీలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ బీసీ నాయకులు కోరారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఈఎం.స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నిర్వహించే ఆత్మీయ సమావేశానికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై బీసీల అభివృద్ధికి పలు సూచనలు చేస్తారని తెలిపారు.

సబ్సిడీ ధరపై టమాటా విక్రయ కేంద్రం ప్రారంభం

చిలకలూరిపేట: ప్రజల అవసరాలు తెలిసిన ప్రభుత్వం తమదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ చెప్పారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజారులో సబ్సిడీ ధరపై టమాటా విక్రయ కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో టమాటా ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం సబ్సిడీ ధరపై రూ. 50కే విక్రయించేలా చర్యలు తీసుకున్నదని చెప్పారు. నష్టాన్ని తామే భరిస్తూ విక్రయ కేంద్రాన్ని రైతు బజారులో ప్రారంభించినట్లుచెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు. కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ ఖాజా, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

సత్తెనపల్లి: పట్టణంలోని 28వ వార్డుకు చెందిన ఆరేళ్ల కుసుమ సాయి కిడ్నీ సమస్యతో విజయవాడ ఆంధ్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం సత్తెనపల్లి మెడికల్ అసోసియేషన్ తరపున రూ.25,500ను శుక్రవారం ఫోన్‌పే ద్వారా ఆమె కుటుంబ సభ్యులకు పంపి దాతృత్వాన్ని చాటుకున్నారు. చిన్నారి కుసుమ సాయి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రావిక్రింది మల్లికార్జునరావు (మల్లి), సభ్యులు డోగిపర్తి సత్యనారాయణ, కొప్పురావూరి ఆంజనేయులు, దొరెడ్ల శివప్రసాద్, పచ్చం నాగేశ్వరరావు పాల్గొన్నారు.


నగదు పంపిన కాపీని అందిస్తున్న మెడికల్ అసోసియేషన్ బాధ్యులు

ఉచిత వైద్య శిబిరంలో 325మందికి పరీక్షలు

నకరికల్లు: నరసరావుపేటలోని రాఘవేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని కుంకలగుంటలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 325మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్ అనిరుధ్ ఫణి భార్గవ్ కనకగిరి, డాక్టర్ సత్య కృష్ణదీపిక దమ్మవళం సేవలందించారు.